# GOVERNMENT DEGREE COLLEGE WANAPARTHY

# NCC ACTIVITIES

## FOR THE ACADMIC YEAR 2020-21


BY

Lt.Dr.N.SRINIVAS

ఈనాడు
epaper.eenadu.net

# దేశభక్తికి మారుపేరు ఎన్‌సీసీ విద్యార్థులు



మాట్లాడుతున్న డీఎస్పీ కిరణ్‌కుమార్

**వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే :** దేశభక్తికి మారుపేరు ఎన్‌సీసీ విద్యార్థులని డీఎస్పీ కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎన్‌సీసీ కేడర్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. యువ సైనిక బలంతో ఎన్‌సీసీ విద్యార్థులు పోలీసు సిబ్బందికి, మిలటరీకి అనుబంధంగా ఉంటారన్నారు. విపత్తు సమయాల్లో నిస్వార్థంగా తమ వంతు సహాయసహకారాలందిస్తారని చెప్పారు. శిబిరాలలో ఆయుధ శిక్షణ నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవా భావం పెంపొందుతాయన్నారు. ఎంచుకున్న మార్గంలో విజయమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అయిదు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణ శిబిరంలో కొత్త విషయాలు నేర్చుకునేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల పరేడ్‌ను ఆయన తిలకించారు. జెండా ఊపి శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి సుబేదార్ రవీందర్‌సింగ్, విలాస్ సింగ్, పరమిందర్‌సింగ్, ఎన్‌సీసీ అధికారులు ఎన్.శ్రీనివాసులు, నరేష్‌కుమార్, మద్దిలేటిరెడ్డి, కళాశాల ప్రధానాచార్యులు మద్దిలేటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Date : 16/02/2021 EditionName : TELANGANA( WANAPARTHY )
PageNo : 03

## NCC CADRE CAMP AT WANAPARTHY

# ఎన్‌సీసీ క్యాడర్ అగ్రభాగాన ఉంటారు

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15 :** విపత్తు నిర్వహణ సేవలో ఎన్‌సీసీ క్యాడర్ అగ్రభాగాన ఉంటారని డీఎస్పీ కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడర్ క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ హాజరై మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి, మిలటరీకి అనుబంధంగా ఉంటూ అనేక విపత్తు నిర్వహణలో తమవంతు సేవలందిస్తున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ కిరణ్‌కుమార్

ఇలాంటి శిబిరాల్లో ఆయుధ శిక్షణ, యుద్ధ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, నిస్వార్థ సేవలాంటి మంచి లక్షణాలను నేర్చుకొని ఎంచుకున్న మార్గంలో విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. క్యాంపులో 95 మంది ఎన్‌సీసీ క్యాండెంట్లు ఈ శిక్షణ సంవత్సరానికి బీసీ సర్టిఫికెట్‌లు పొందేందుకు అర్హత సాధించడం కోసం శిక్షణ నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నరేశ్, ప్రిన్సిపాల్ మద్దిలేటి, అధికారులు సుబేదార్ రవీందర్‌సింగ్, విలాస్‌సింగ్, పర్మిందర్‌సింగ్ పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ సేవలు కీలకం




వనపర్తి టౌన్: ఎన్‌సీసీ సేవలు దేశానికి యువ సైనిక బలమని వనపర్తి డీఎస్పీ కిరణ్‌కుమార్ అన్నారు. పోలీసు, మిలటరీ, సైనిక బలగాలకు అనుసంధానకర్తగా ఎన్‌సీసీ వహరిస్తుందన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లకు ఐదురోజుల క్యాంపును సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాలలో డీఎస్పీ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. ఎంచుకున్న మార్గంలో లక్ష్యం సాధించి, సమాజానికి రోల్ మోడల్‌గా నిలిచేందుకు సరైన వేదికన్నారు. ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ బీ, సీ సర్టిఫికెట్లకు 95మంది విద్యార్థులు అర్హత సాధించడం కోసం క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, మద్దిలేటి, ఆర్మీ అధికారులు సుబేదర్‌సింగ్, పర్మిందర్‌సింగ్, విలాస్‌సింగ్ పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY Tue, 16 February 2021 https://epaper.sakshi.com/c/5

కలం నిఘా | ఆదివారం, 22 నవంబర్ 2020

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 72వ ఎన్‌సిసి దినోత్సవం

**వనపర్తి (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 72వ ఎన్సిసి దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు ఎన్ సి సి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు, వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన ఎన్సిసి విద్యార్థులకు మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య నాయక్ హాజరై మాట్లాడుతూ ఎన్ సి సి శిక్షణ యువతను ఉత్తమ మార్గం వైపు నడిపించి దేశ సేవలో అంకితమయ్యే లాగా చేస్తోందని,విద్యార్థులందరూ కూడా నైపుణ్య అభివృద్ధి చేసుకొని ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందింప చేసుకొని సమాజంలో ఉత్తమ మానవ వనరులుగా రాణించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్ సి సి విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి లో భాగంగా కావలసిన ఆంగ్ల పరిజ్ఞానాన్ని నైపుణ్యాన్ని వారికి పెంపొందించడం కోసం కావలసిన సహాయం కూడా చేస్తానని ఆయన చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రోజి రావు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి విద్యను అందిస్తూ వారిలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందిస్తుందని ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని




ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 80 (టీ) ఎన్‌సిసి బెటాలియన్ ఆర్మీ అధికారులు సుబేదార్ విలాస్, హర్షిత్ సింగ్ కళాశాల ఎన్సిసి అధికారి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

epaper.eenadu.net

# విలువలకు ప్రతిరూపం ఎన్‌సిసి



మాట్లాడుతున్న సూర్యానాయక్

**వనపర్తి పట్టణం** : ఉత్తమ విలువలు, సేవాభావానికి ప్రతిరూపం ఎన్‌సీసీ విధానమని సీఐ సూర్యానాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 72వ ఎన్‌సీసీ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్‌సీసీ చేరితే విద్యార్థుల్లో దేశ సేవ, అంకితభావం, సాధించాలన్న తపన, ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు వంటి సద్గుణాలు అలవడతాయన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు ఎన్‌సీసీ ధ్రువపత్రాలను అందజేశారు. ప్రధానాచార్యులు చంద్రోజీరావు, బెటాలియన్ ఆర్మీ అధికారులు సుబేదార్ విలాస్, హర్జీత్‌సింగ్, అధ్యాపకులు, ఎన్‌సీసీ అధికారులు శ్రీనివాసులు, సురేందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 22/11/2020 EditionName : TELANGANA( WANAPARTHY )
PageNo : 03

## Online Classes during Pandemic time

ఈనాడు

epaper.eenadu.net

# సుదూర శిక్షణ కఠోర సాధన



ఎన్‌సీసీ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో తర్ఫీదు

న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం

**కొ**విడ్-19 కారణంగా జాతీయ యువ సైనిక సేవా దళం (ఎన్‌సీసీ) విద్యార్థుల ప్రయోజనం కోసం ఆన్‌లైన్ శిక్షణకు శ్రీకారం చుట్టారు. శిక్షకులు గూగుల్ మీట్, వాట్సాప్ గ్రూపుల ఆధారంగా బోధనాంశాలపై ఎన్‌సీసీ విద్యార్థులకు శిక్షణనిస్తున్నారు. పాఠశాల స్థాయితోపాటు ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్/ డిగ్రీ విద్యార్థులకు మిలటరీ స్థాయి శిక్షణనిస్తున్నరు. ఆగస్టు 4 నుంచి కొనసాగుతున్న ఈ శిక్షణలో ప్రతీ సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు గంటపాటు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల్లోని ఆయా విద్యా సంస్థల్లో మొత్తం 31 ఎన్‌సీసీ యూనిట్లు ఉన్నాయి. వీటిలో సుమారు 3,050 మంది విద్యార్థులు ఉంటూ శిక్షణ పొందుతున్నారు. డ్రిల్లింగ్, కవాతు మినహా ఎన్‌సీసీలోని పాఠ్య ప్రణాళిక బోధన కొనసాగిస్తున్నారు. ఈ శిక్షణను 80 శాతం మేర సద్వినియోగం చేసుకుంటున్నారని నిర్వాహకులు పేర్కొంటున్నారు.



వనపర్తి : కవాతు నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

ఉమ్మడి జిల్లాలో.. ఎన్‌సీసీ శిక్షణ కేంద్రాలు

| జిల్లా | పాఠశాలల్లో | ఇంటర్ కళాశాలలో | డిగ్రీ/ పాలిటెక్నిక్‌లలో | మొత్తం విద్యార్థులు |
|---|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | 11 | – | 05 | 1600 |
| నాగర్‌కర్నూల్ | 03 | – | 01 | 400 |
| గద్వాల జోగులాంబ | 02 | – | – | 200 |
| వనపర్తి | 04 | 01 | 01 | 550 |
| నారాయణపేట | 02 | – | 01 | 300 |
| మొత్తం | 22 | 01 | 08 | 3050 |

### శిక్షణ ఇలా..

**ఎన్**సీసీ విద్యార్థులకు నిర్దేశించిన వివిధ బోధనాంశాల్లో శిక్షకులు తర్ఫీదునిచ్చి తీర్చిదిద్దుతున్నారు. ఆయుధ వినియోగం, మిలటరీ చరిత్ర, విపత్తుల నిర్వహణ, దేశ సంస్కృతి - జాతీయోద్యమం, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు, పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలను బోధిస్తున్నారు. పాఠశాల, ఇంటర్, డిగ్రీ స్థాయిల్లో ఉన్న ఏటీసీ విభాగాల ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కొనసాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వీరికిచ్చే శిక్షణకు 20 ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లను శిక్షకులు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇస్తున్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమ శిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, చైతన్యం, వంటి వాటిని ఇనుమడింపజేసి విద్యార్థులు మిలటరీలో చేరేందుకు ప్రోత్సాహాన్నిస్తున్నారు. కార్గిల్ యుద్ధం వంటి అంశాలను వీడియోల ద్వారా ప్రదర్శిస్తూ దేశ రక్షణపై అవగాహన కల్పిస్తున్నారు.

### పూర్తిస్థాయి శిక్షకులుంటే మరింత ముందుకు



**ఉ**మ్మడి జిల్లాలోని ఆయా ఎన్‌సీసీ యూనిట్లకు పూర్తి స్థాయి శిక్షకులను ఏర్పాటు చేస్తే మరింత ముందుకెళ్లే అవకాశముంది. శిక్షణనిచ్చేందుకు ఉపాధ్యాయులు ఆసక్తిని కనబర్చాలి.

- కె.నరేష్‌కుమార్, ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్, వనపర్తి

### విద్యార్థులకు ఎంతో ప్రయోజనం



**క**రోనా వైరస్ నేపథ్యంతో విద్యార్థులకు ఎన్‌సీసీ శిక్షణలో నష్టం కలగకుండా ఉండేందుకు ఆన్‌లైన్ శిక్షణనిస్తున్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

–ఎన్.శ్రీనివాస్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ అధికారి, వనపర్తి

. మొసళ్ల జోరు

Date : 02/10/2020 EditionName : TELANGANA( WANAPARTHY ) PageNo : 02



**NCC  B & C CERTIFICATE PRACTICAL EXANINATIONS**







ఈనాడు
epaper.eenadu.net

# పోటీతత్వాన్ని ఎదుర్కొంటేనే లక్ష్యాన్ని సాధిస్తాం


**వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే :** సమాజంలో వివిధ రంగాల్లో నెలకొన్న పోటీని ఎదుర్కొంటేనే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించగలుతామని ఎన్ సీసీ ఆర్మీ అధికారి కల్నల్ రాజేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో తెలంగాణ నైపుణ్యాభివృద్ధి (టాస్క్) సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌సీసీ విద్యార్థులకు ఉద్యోగాల ఎంపికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇండియన్ మిలటరీ అకాడమీ, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో సాయుధ దళాల ఎంపిక ప్రక్రియ, ఇందుకు సన్నద్ధమయ్యే విధానం, పరీక్షల తీరు, బృంద చర్చలు, మౌఖిక పరీక్షలు శారీరక, ఆరోగ్య పరీక్షలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాల ఎంపికలోను తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ రీజినల్ మేనేజర్ సిరాజొద్దీన్, కళాశాల ప్రధానాచార్యులు చందోజీరావు, ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్, టాస్క్ ఇన్‌ఛార్జి సురేందర్‌రెడ్డి, శిక్షకుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌సీసీ ఆర్మీ కల్నల్ రాజేశ్

Date : 29/01/2020 EditionName : TELANGANA( WANAPARTHY ) PageNo : 12

# దేశసేవ లక్ష్యం కావాలి

## ఆర్మీ కల్నల్‌అధికారి రాజేష్ సంపత్



సదస్సుకు హాజరైన విద్యార్థులు

వనపర్తిటౌన్: దేశ సుభిక్షం కోసం సాయిధ బలగాల్లో పని చేసేందుకు యువతరం, ఎన్‌సీసీ కెడేట్లు ముందుకు రావాలని ఆర్మీ కల్నల్ అధికారి రాజేష్‌సంపత్ అన్నారు. ఆర్మీలో పనిచేసేందుకు లభించే అవకాశాన్ని యువతరం అదృష్టంగా భావించాలని సూచించారు. ఆర్మీలో ప్రవేశానికి అవకాశాలను వివరించేందుకు మంగళవారం వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ సిల్క్స్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాజేష్‌సంపత్ మాట్లాడుతూ ఆర్మీలో పని చేసేందుకు ఐఎంఏ, ఎన్‌డీసీ, ఓటీఏ, షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఐఎంఏ (ఇండియన్ మిలిటరీ అకాడమీ) డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నా రు. ఎన్‌డీఏసీ (నేషనల్ డిఫెన్స్ అకాడమీ) టెక్నికల్‌గా ఉండే ఈ విభాగంలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ చదివిన విద్యార్థులకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఓటీఏ(ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ) షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా ఆర్మీలో పదేళ్ల వరకు మాత్రమే పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ ద్వారా ఆర్మీలో ప్రవేశానికి అవకాశంఉందని తె లిపారు. ఆర్మీ పరీక్షల్లో సెలక్ట్ అయితే ఐదురోజుల పాటు ఇంటర్వ్యూ ఉంటుందని, ఫిజికల్, మెడికల్ అన్ని విధాలుగా ఆరోగ్యవంతులుగా ఉంటేనే ఆర్మీలో సేవలు అందించేందుకు తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా మాదిరి, గతంలో జరిగిన ఇంటర్వ్యూలు, ట్రైనింగ్‌లు, శిక్షణ తదితర వాటిని ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రోజీరావు, వైస్ ప్రిన్సిపాల్, ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్, టాస్క్ సురేందర్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

చేశాడు. తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# రహదారి నియమాలను పాటించాలి



మాట్లాడుతున్న పోలీసు అదనపు జిల్లా అధికారి షాకీర్‌హుస్సేన్

**వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే :** రహదారి నియమాలను పాటిస్తేనే ప్రమాదాలు అరికట్టవచ్చని ప్రతీ వాహన చోదకుడు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా అదనపు పోలీసు అధికారి షాకీర్‌హుస్సేన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపేటప్పుడు ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజంలో ఈచ్ వన్ టీచ్‌వన్ అనే నినాదం ప్రజల్లోకి తీసుకెళ్లి రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. పోలీసు వలయాధికారి సూర్యానాయక్ మాట్లాడుతూ.. రహదారి భద్రతలో యువత, విద్యార్థులే కీలకమన్నారు. కళాశాల ప్రధానాచార్యులు చందోజీరావు మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా శిరస్త్రాణాలను ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై వెంకటేష్‌గౌడు, ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్, అధ్యాపకులు నారాయణరావు, సురెందర్‌రెడ్డి, వెంకటేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.